పత్రికాప్రకటన                                                                 కాకినాడ, 7.1.2019

ఎన్నికల కమీషన్ నిర్ధేశించిన స్టాండర్డ్ మాన్యువల్ ప్రకారం ఓటింగ్ యంత్రాల ఫస్ట్ లెవల్ చెకింగ్ ప్రక్రియను నిర్వహించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఆర్.వి.సిసోడియా అధికారులను కోరారు.

సోమవారం మధ్యాహ్నం జిల్లాలో పర్యటించిన రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి (సిఈఓ) ఆర్.పి.సిసోడియా స్థానిక అంబేత్కర్ భవన్ ఆడిటోరియంలో నిర్వహిస్తున్న ఓటింగ్ యంత్రాల ఫస్ లెవల్ చెకింగ్ (ఎఫ్ఎల్సి) కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ కార్తికేయ మిశ్రా, జిల్లా ఎస్పి విశాల్గున్నీ లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎఫ్.ఎల్.సి. నిర్వహణకు చేపట్టిన చర్యలను సిఈఓ కు వివరిస్తూ, జిల్లాలో మొత్తం 4,580 పోలింగ్ స్టేషన్లు ఉన్నాయని, ఎన్నికల నిర్వహణకు బఫర్తో కలిపి 11450 కంట్రోల్ యూనిట్లు, 14656 బాలెటింగ్ యూనిట్లు, 12366 వివిపాట్ యంత్రాలు జిల్లాకు కేటాయించడం జరిగిందన్నారు. ఈ యంత్రాలకు 20 మంది బిహెచ్ఇఎల్ ఇంజనీర్ల సహకారంతో రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఎఫ్ఎల్సి నిర్వహిస్తున్నామని తెలిపారు. అలాగే ఎఫ్ఎల్సి కేంద్ర లోపల, బయట పటిష్టమైన భధ్రతకు చేపట్టిన చర్యలను, సిబ్బంది మోహరింపును జిల్లా ఎస్పి విశాల్ గున్ని ఆయనకు తెలిపారు. అంబేత్కర్ భవన్లో చేపట్టిన పటిష్టమైన భధ్రతా ఏర్పాట్ల పట్ల సిఈఓ ఆర్.పి.సిసోడియా సంతృప్తి వ్యక్తం చేశారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో యంత్రాల తనిఖీ ప్రక్రియను పారదర్శంగా నిర్వహించాలని, మొత్తం ప్రక్రియను వీడియో చిత్రీకరణ చేయించడం తోపాటు, సిఈఓ, ఎలక్షన్ కమీషన్ల పరిశీలకు వెబ్కాస్ట్ చేయాలని సూచించారు. ఎఫ్.ఎల్.సి. ప్రక్రియలో పాల్గొనే ప్రతి వ్యక్తీ గుర్తింపు కార్డు కలిగి ఉండాలని, హాలులోకి వచ్చేపుడు, వెళ్లేపుడు ప్రతి సారీ తప్పని సరిగా అపాదమస్తకం తనిఖీ చేసి పంపాలన్నారు. ఓటింగ్ యంత్రాలపైన, వాటి బాక్స్లపైన గతంలో వినియోగించినపుడు అంటించిన స్టికర్లు, సీళ్ల ఆనవాళ్లు లేకుండా పూర్తిగా శుభ్రం చేయాలని సూచించారు. ప్రతి బటన్ నొక్కి మాక్ పోల్తో యంత్రాల పనితీరును తనిఖీ చేయాలని, అనంతరం వాటిలో రికార్డయిన పూర్వ సమాచారాన్ని పూర్తిగా తొలగించి, రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో తనిఖీ సీళ్లు వేసి భద్రపరచాలని ఆదేశించారు. ఎన్నికల కమీషన్ నిర్ధేశించిన ప్రమాణిక చర్యలను ఖచ్చితంగా ఎఫ్ఎల్సి మొత్తం ప్రక్రియ పారదర్శంగా, ఎవరికీ ఎటువంటి అపోహలు లేని రీతిలో స్వఛ్చ వాతావరంలో నిర్వహించాలని అధికారులకు సూచించారు. అనంతరం ఆయన కలెక్టరేట్ ప్రక్కనున్న ఈవియం గొడౌన్ను సందర్శించి జిల్లాకు కేటాయించిన వివిపాట్ యంత్రాలను భద్రతకు చేపట్టిన చర్యలను పరిశీలించారు. భద్రతను మరింత సుదృఢం చేసేందుకు గొడౌన్ చుట్టూ రక్షణ వలయాన్ని మరింత పటిష్ట పరచాలని ఆయన సూచించారు. తదుపరి ఆయన కలెక్టరేట్ను సందర్శించి నూతనంగా ఆధునీకరించిన ఎన్ఐసి వీడియో కాన్ఫరెన్స్ హాలును ప్రారంభించారు. అలాగే ఆధునీకరించిన జిల్లా కలెక్టర్ ఛాంబర్, కోర్టుహాలు, నూతనంగా నిర్మించిన వివేకానంద ప్రజాదర్బారు హాలు, నిర్మాణంలో ఉన్న కమాండ్ కంట్రోల్ రూమ్లను తిలకించారు.

ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎ.మల్లికార్జున, డిఆర్ఓ ఎస్వీఎస్ సుబ్బలక్ష్మి, కాకినాడ ఆర్డిఓ బి.రాజకుమారి, ఎఫ్ఎల్సి కేంద్రం ఇన్చార్జి డేవిడ్రాజు, భెల్ సంస్థ ఇంజనీర్లు, రాజకీయ పార్టీల ప్రతినిధులు ఆర్.వెంకటేశ్వరరావు (వైఎస్ఆర్సిపి), బి.వెంకటేష్ నాయుడు (ఐఎన్సి), డిఎన్వి భద్రరావు (టిడిపి), జి.సింహాచలం (బిఎస్పి), కె.గంకరాజు (బిజేపి), ఎలక్షన్ సిబ్బంది పాల్గొన్నారు.

(సమాచార శాఖచే జారీ)